

# ఆధునికకవి

కృష్ణప్రియ

ఎగ్జిబిషన్ రెండవరోజు కష్టమర్సు కెక్కి పాలెవ్వగా వదిలిన డ్రస్సులను ఓపిగ్గా హేంగర్సులో అమర్చుతూంది నా అసిస్టెంటు డిజైనరు పరవీన్. ఆవిడ ఆ రోజు చూడబోగా ఫేషన్ షో గురించి ఆలోచించుటు[illegible]

నేను బిజినెస్ గురించి ఆలోచిస్తున్నాను. ఈ సంవత్సరం మొదటిసారిగా, జపాన్, కొనుగోలుదార్లు దాడి చేసేరు. కష్టమర్లు ఊహించని కొత్త డ్రస్సుల కన్నా- మూడేళ్ళనాటి పాత ఫేషన్సే వారిని ఆకర్షించిన విధానం నన్ను ఆశ్చర్యంలో ముంచివేస్తోంది.

జపాన్‌వారి ఫేషన్సు ఇంకా మొదట్లోనే ఉన్నందుకు కాస్త సంతోషంగానే ఉన్నా- అనుకోని ఈ పరిణామానికి కంగారుగానే ఉంది. నెల్లాళ్ళుగా శ్రమపడి తయారు చేస్తున్న కొత్త డిజైన్సు నన్ను చూసి వెక్కిరిస్తున్న భావన కలుగుతూంది! ఇంతలో టెలిఫోన్ లాంగ్ బెల్సులో గోల మొదలు పెట్టింది.

అవతల నుంచి శ్రీవారి 'హలో!'

నా గొంతులోవున్న బిజినెస్ ఫ్లేవర్నీ, కష్టమర్సు పెద విసుగునీ,పక్కకు నెట్టేసి సాధ్యమైనంత ప్రేమగా "హలో డియర్!" అన్నాను అతి మార్దవంగా.

"హాయ్ డార్లింగ్ ఆర్ యు ఫ్రీ?" అవే పేరు ఆత్రంగా.

పచ్చి వెలగ్గాయ తింటున్న అనుభూతి కలిగింది నాకు. అశోకా హోటల్లో ఎగ్జిబిషన్లో వేసే లాటరీలో అదృష్టవశాత్తు దొరుకుతుంది, స్టాల్ రూమ్. మొదటి దివసమంతా నిరీక్షకులను పరిచయం చేసుకుని మా పనితనం గొప్పని చెప్పుకోవటంతోనే సరిపోతుంది. ఆ రోజు- రెండో రోజు- రాత్రి ఎనిమిది వరకు కొనుగోలుదార్లు వస్తూనే వుంటారు. అలాంటప్పుడు శ్రీవారు ఇంత ప్రేమగా ఆర్ యు ఫ్రీ? అన్నారంటే ఏవరో అతిథిదేవులు విచ్చేయనున్నారని అనుమానం! నా మొహంలో తగ్గే కళ చూసి ప్రామిస్‌చెయ్యవద్దన్నట్లు సైగ చేసింది పరవీన్. నే వెళ్ళిపోతే- ఆవిడకి ఫేషన్‌షో చూసే ఛాన్సు దొరకదు కనుక సైగ కష్టమర్సుకి రేట్సు నిర్ణయించేతీరు ఆమెకి తెలీదు. నా వాన్పును గమనించేరు శ్రీవారు. దాని సారాంశమిది! "మద్రాసు నుంచో అతిథిదేవులు-వస్తున్నారట, వారు కూడా తెలుగు కవులట!"

సంగతి చెవినపడ్డాక ప్రాణం నీరు కారిపోయింది. కవిగారు బ్రాహ్మణ పుంగవులే అయితే నా పని గోవిందార్పణం! మా వారు తినే డబ్బారేకుల్లాంటి 'పంజాబీ రొట్టె' చచ్చినా తినలేరు. మా కొండ (నేపాలీ) వంట వాడు వేసే ఉల్లిపాయల మసాలా వాసన కూడా చూడరు! పంజాబీ మొగుడ్ని కట్టుకున్నందుకు ఇటువంటి సమయాల్లో నా మీద నాకే జాలేస్తుంది!

అప్పటివరకు మిస్టర్ మత్సుధా (జపాన్) గురించి ఆలోచిస్తున్న నాకు వంట ఇంట్లో పచ్చడి జాడిలు, వాటి పేర్లు గుర్తు రాసాగేయి. "నిద్రపోతున్నావు టోయ్' శ్రీవారి పలకరింపు.

"కవిగార్నెలాగేనా లోధీ హోటలుకు పట్టుకుపోయి, మద్రాసు భోజనం చేయించెయ్యండి పతిగారూ!" చాలా ప్రేమగా అర్థించేను. నేను వచన కవిత్వంలో రిక్వెస్టు చెయ్యాలేగాని శ్రీవారు కాదనలేరు పాపం!

నా భావనకి విరుద్ధంగా పంజాబీ స్టయిల్లో ఫెళ్ళున నవ్వేస్తున్నారాయన. "నేమూ నీతోపాటే కాక్‌టేల్ పార్టీలో పాల్గొంటాను దేవీ! కవిగారు బొత్తిగా పరభాషీయులు కాన్ కంపెనీ యిస్తే -మధ్య తెలుగు వారమ్మాయినగానే చాలా సంబరపడి పోయేరు" అన్నారు సౌమ్యంగా.

"ఓ గాడ్! కాక్‌టేల్ పార్టీకి రెండు మాత్రమే పొయిస్తారే! ఏనా?" నా అనుమానాన్ని గమనించి- నా పతిదురుపుకి — విట్టుగా వెక్కిరిస్తూ చెప్పేసేరు శ్రీవారు.

## గుహల్లో ఆసుపత్రులు

టెర్నోపోల్ సమీపంలోని బజర్నాయా (వరస్సు) గుహల ప్రయోగాలు ముగిశాయి. ప్రయోగశాల వైద్యులు వ్లాడిమిర్ గొర్బెంకో, గుహల శాస్త్రీయ అధ్యయన వేత్త ఇగొర్ కురాంతేలు 30 మీటర్ల లోతులో ఒక నెలరోజులు గడిపారు. ఫలితంగా, శ్వాసకోశం, ఊపిరితిత్తులు, రక్తపు పోటు మొదలయిన వ్యాధులతో బాధపడే రోగులకు చికిత్స చేయడానికి గుహలు చాలా అనువుగా వుంటాయని వెల్లడైంది.

సోవియట్ యూనియన్‌లోని కాకసస్, మధ్య ఉరాల్స్ యింకా యితర ప్రాంతాలలో భూగర్భ ఆసుపత్రులు పనిచేస్తున్నాయి.

"ఆయన జేబులో ప్రెస్సు కార్డుంటుందిగా?" "అవును"

సరే షెల్ఫ్ కాస్త త్వరగా మూసేందుకు తయారయేను - కానీ - పండితుల వారు ఇక్కడ తిరుగాడే ఫేషన్ పపాను (నేను కూడా) చూపేసి ఆనక మా మీద "తిరుగుబాటు యువజనం" అంటూ దుమ్ము విత్తి పోమ్మా ఏ పేపర్లోనూ ఏకరు కదా? నాకిది సంశయం!

ఓ గంటవరకు బిజినెస్ బురఖాలో దూరి, వచ్చేపోయే వారికి సమాధానాలిచ్చి, కావలసిన వారికి వివరాలిచ్చి విశాగ్రత్తేసేం స్టాలు మూసేందుకు సామాను సర్దేసేం. ద్వార బంధంలో శ్రీవారి కంఠం ఖంగున మ్రోగుతూంది. మర్యాద పూర్వకంగా ఎదురు వెళ్ళేను. నేను అనుకున్నట్టు కవిగారు, పెద్దవారాత్ముజను తలపింప చేస్తున్నారు. మావారికి ఈయనెలా పరిచయమో కాని— మావారి ప్రేమకతా ధోరణి—పండితులవారి పక్కా కవిత్వానికి పొత్తెలా కుదురుతుందో?

వినయంగా తెలుగు భాషలో నమస్కరించిన నన్ను ఆశ్చర్యంగా చూస్తూ ప్రతి నమస్కారం చేసేరు, పండితులు.

మాట్లాడేందుకు వ్యవధి విన్వకుండా—డ్రాయరు సొరుగులాగి— ఫేషన్ షో పాములు రెండులాక్కుని "వెరీ నైస్ సురాజ్"—




# జలుబులు, ఫ్లూను గూర్చిన ముఖ్య విషయాలు మరియు ఈ వ్యాధులను ఎదుర్కొను విధములు



*"జలుబు, ఫ్లూ వల్ల వచ్చే బాధలనుంచి వెంటనే ఉపశమనం యివ్వడంలో అనాసిన్ ఎంతో సహాయపడుతుంది" అంటున్నారు నటాలియా డిసోజా.*

### ఏటివలన జలుబులు ఫ్లూ వస్తాయి?

జలుబులు, ఫ్లూగల మనుష్యుల నుండి గాలిలో కానిపోబడు విషపు నీటి (వైరస్) తుంపురుల వలన జలుబులు, ఫ్లూ వస్తాయి. మామూలుగా ఈ వైరస్‌లను ఎదిరించు శక్తి మీ శరీరమునకు ఉన్నది. అయితే, అతి ప్రయాణ లేక పోషణ బాలమి వలన మీ శరీరము బలహీనమై, రోగమును అడ్డుకొనే దాని శక్తి తగ్గి పోతుంది.

### వాటి లక్షణాలు ఏమిటి?

తలభారము, తలనొప్పి, కారెడు ముక్కుతో జలుబు ఆరంభిస్తుంది, వణకుట, బాధ మరియు చెమట పోయుట, సాధారణంగా ఫ్లూతో వస్తాయి. దగ్గు, గొంతునొప్పి, ఒడలంతా నొప్పులు, ఆకలి లేమి మరియు అలుపు కూడ ఉండవచ్చును

### అది చిక్కులను దారి తీయవచ్చునా?

వెంటనే నివారించకపోతే ఫ్లూ, న్యూమోనియా మరియు శ్వాస మార్గము పైభాగములో రోగ సంక్రమణకు దారి తీయవచ్చును.

### అనాసిన్ ఎలా సహాయ పడుతుంది?

అనాసిన్ జలుబులు మరియు ఫ్లూ బాధలనుంచి ఉపశమనం కలిగిస్తుంది. అనాసిన్ బలీయమైనది—అది ప్రపంచమంతటా డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థం కలిగియున్నది. అనాసిన్ లక్షలాది ప్రజలకు విశ్వసనీయమైనది. డాక్టర్లు ఇచ్చే విశ్వసనీయమైన ప్రిస్క్రిప్షన్ లాగా అది మందుల మిశ్రమం. జలుబు, ఫ్లూల యొక్క హెచ్చరిక లక్షణాలు కనిపించగానే, అనాసిన్ కొంచెం నీళ్ళతో, రోజులో నాలుగు పొట్లు తీసుకోండి.

### మీరు ఇంకా ఏమి చేయాలి?

- మరగబెట్టిన నీరు, నారింజ లేదా బత్తాయి పండు రసం లాంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తాగండి.
- పుష్టికరమైన ఆహారాలను తినండి.
- తగినంత విశ్రాంతి తీసుకోండి.
- అంటిసెప్టిక్ ద్రవముతో లేక ఉప్పు నీళ్ళతో గొంతుకు పుక్కిలి పట్టండి.




భారత దేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి
జెఫ్రీ మేనర్స్ వారి అనాసిన్ విభాగం నుంచి

* Regd. TM

A24-6/79

# ప్రశ్నావళి!

వి. రామలక్ష్మి

**పి. వి. ఎ. కన్నా**

కొందరు భగవంతుడు వున్నాడని, కొందరు లేడని వాదించుకొంటారు. లేడని వాదించే వారికి సమాధానం ఎలా చెప్ప కల్గాలి?

సింపుల్. ఎందుకు ఏ ఆధారం మీద ఆధారపడి లేడంటున్నారు? అని ఎదురు ప్రశ్న వేయడమే..

**వై. వి. కడప**

మాకు వివాహమై 15 సంవత్సరాలైంది. సంతానంలేదు. ఇద్దరిలో ఏ లోపం లేదన్నారు. నా వయస్సు 42. రెండవ వివాహం చేసుకొనుటకు ఆమె అడ్డు చెప్పుటలేదు. నాకు మనస్కరించడంలేదు. మీ సలహా ఏమిటి?

అనుభవశాలి లేడీ డాక్టరుకి చూపెట్టండి. సాధారణంగా ఇద్దర్లో లోపం లేకుంటే చిన్న డి. ఎస్. సి. తో ఫలితం కన్పించవచ్చు. నేనలాంటి మహిళల్ని చాలా మందిని చూశాను. పాతిక సంవత్సరాల వైవాహిక జీవితం తరువాతకూడా సంతానవతులైన వారిని చూశాను. లేదంటారా సంతానం ఒక్కటేనా భార్యాభర్తల అన్యోన్యతకి చిహ్నం. చక్కగా ఏ దిక్కూలేని పసికూనల్ని పెంచుకుని పిల్లల పెంపకంలోని ఆనందం చవిచూడటం కూడా మంచిదే. తల్లిదండ్రుల ప్రేమకి నోచుకోని పసికందులు మనదేశంలో లక్షలాది ఉన్నారు. ఏ ఒక్కరికి ఆ ఆనందం మీ దంపతులు ఇవ్వకల్గినా, అంతకి మించిన గొప్పమనసు వుండదని నా ఉద్దేశ్యం. దీన్లో కావలిస్తే రాయండి. నా సహాయం తప్పక ఉంటుంది.

**వి. ఎ. ఎస్. కామారెడ్డి**

అందమైన అమ్మాయికి, తెల్లకాగితానికి తేడా ఏమిటి?

జీవం!

మగువలేని మగువ బ్రతుకు దేవుడులేని దేవాలయం. మగువలేని మగ బ్రతుకు....

నీడలేని బ్రతుకేకద— లాజికల్‌గా అన్వాలి. అలా అంటే ఒప్పుకుంటారని తెగిన గాలిపటం అన్నారు.

**కె. ఎస్. బి; కె. ఆర్. కె. మంగళగిరి**

ఆకాశవాణి వివిధ భారతి వాణిజ్య ప్రసారం చిరునామా తెల్పండి.

కిట్టుబాటు కాని పబ్లిసిటీ పత్రికద్వారా అడగడం అన్యాయం! మీరు రాసిన ప్రశ్నే చిరునామా, వూరుపేరు చేర్చండి చాలు.

**టి. ఆర్. వి. బళ్ళారి**

ఆడవారు ప్రగతి సాధించారనడానికి గుర్తు?

మీ మీ అక్క చెల్లెళ్లలో, మీ తల్లి దృక్పథంలో తెలియకుండానే వచ్చేసిన మార్పులే గుర్తు.

**ఎ. ఆర్. ఆర్. కలకత్తా**

పెద్దల నోటినుండి వెలువడ్డ ఆశీర్వాదం ఫలిస్తుందంటారు. ఎంతవరకు నిజం?

ఎంతో కొంత నిజమే! కాని మనని దీవిస్తూ మనస్సులో తిట్టుకుంటున్నారేమో— ఎలా తెలుస్తుంది? అంచేత ఆశీర్వచన బలంతో ఊరుకోక— మన ప్రయత్నం జత చేసుకోడం విజయవంతమవడానికి మంచిదారి.

**వి. ఎల్. టుబుపల్లి**

మనిషి మంచితనాన్ని గుర్తించి అతను చేసిన సహాయానికి డబ్బుతో విలువ కట్టడం న్యాయమా అన్యాయమా?

మంచి మనిషికి డబ్బుండదు. సహాయం పొందిన వారికి—కృతజ్ఞత తెలుపుకోకపోతే తృప్తి వుండదు. అంచేత డబ్బుతో విలువ కట్టలేని సహాయానికి— ఇవ్వబోయిన డబ్బు— సహాయం పొందినవాడి కృతజ్ఞతకి చిహ్నంగా మాత్రమే చూడాలి. అడిగి పనిచేసి పెడితే లంచం అవుతుంది. అడక్కుండా అభిమానంతో యిచ్చేది ఉడతాభక్తి.

## ఆధునిక కవి

అంటూ కవి వర్యులని బర బరా లాక్కు వెళ్లి పోతున్నారు శ్రీవారు.

"బిక్కచచ్చి పోయేన్నేను - గోదావరి- కృష్ణా నదుల్లో సంధ్యావందనమార్చి - పవిత్రమైన కవిత్వాలల్లే పండితుల్ని... కుర్రపిల్లలు అర్ధనగ్నంగా గుడ్డలు ధరించి వాటిని కూడా విప్పుతూ, స్టేజిమీద రంగు లైట్లలో — తమ అందంతోపాటు నగా డ్రెస్సుల్ని కూడా ప్రదర్శించే, ఫేషన్‌షోకి, భాగవతమునువంటి కవిగార్ని తీసుకు వెళ్ళటం నాకేం నచ్చలేదు. డిజైనరుగా నన్నెంత చులకన చేసుకుంటారోనన్న భయమేసి పరుగున మోహాదిని చేరుకుని కవిగారికర్థంకాని పంజాబీలో మందలించేను.

"పిచ్చాగా" గలగలా నవ్వేసి, కనుబొమలు ఎగరేసి, ఆయన్ని అచ్చంగా లాక్కుపోయారు స్టేజి దగ్గరకి ఇకనాకు ఫేషన్ షోకి వెళ్ళ బుద్ధిపుట్టలేదు. కాక్‌టేల్ పార్టీ ప్రారంభించే టయిమవుతోంది. పరవీణ్ చేతిలో మిగిలిన రెండు పాసులూ వుంచి, స్టాలు మూసేసి, పార్టీ రూమ్‌లో ప్రవేశించేను. నాలాగే వచ్చినవారంతా గుంపులు కూడి వున్నారు. అందరూ మాటల్లో మునిగి వున్నారు.

సాఫ్ట్ డ్రింకులు హాట్ డ్రింకులూ చేతులు మారుతున్నాయి. ధన్యవాదాలు వినపడుతున్నాయి. నా చేతిలో వున్న లెమన్ జూస్ సగం కూడా తరగలేదు కొనుగోలుదారుతో వచ్చిన స్వీడిష్‌డిజైనరు మిస్ చావ్లీ, ఇండియన్ హేండ్‌బేగ్ గురించి వివరాలడుగుతూ విసిగిస్తోంది. నాదృష్టి గడియారం మీదేవుంది. నా అంచనా ప్రకారం మా వార్ని నాల్గు చివాట్లేసి కళ్ళు మూసుకుని ఫేషన్ పెరేడ్ నుంచి కవిగారు పలాయనం చేసి నా దగ్గరకి వస్తారని. కానీ అలా జరగలేదు. షో పూర్తిగా అయాక చంటాళ్ళలా కబుర్లు చెప్పుకుంటూ కాక్‌టేల్ పార్టీలో ప్రవేశించి, బేరరందించిన విస్కీ గ్లాసులు సిప్ చేస్తూ నా దగ్గరకొచ్చేసేరు. నా ప్రాణం కుదుటపడ్డది. కవిగారు కోపంగా లేరు.

"చాలా బాగుందమ్మలూ! ఏం అందం ఏం లావణ్యం. ఓహోహో!" కవిగారి భాషణ యిది.

"ఏహోయ్ శిష్యుడా! ఎయిర్ బస్సులో ముగ్గురేసి అప్సరాంగనలుంటారని ఆశపడి వస్తే! వాళ్ళేం అందగత్తెలయ్యా, సిగరెట్ తాగిన పెదాలు రంగులేసి. అయినా ఈ కుర్రాళ్ళు చాలా అందంగా అచ్చంగా రాయంచల్లా నడుస్తూ, ఓహో ఏంహొయలూ..."

అర్థమయింది నాకు. ఫ్లైట్లో దొరకని అందాలు మా మోడలమ్మాయిల్లో కవిగారు చూసేసేరు. నిజమే. ఎయిర్ హోస్టెస్ కేవలం ఉద్యోగినులు. ఈ అందాలు ప్రదర్శించే అతివలు గొప్పవారి ముద్దుబిడ్డలు. కేవలం గొప్పకోసమూ (డబ్బు కూడా) పేరుకోసం ప్రదర్శన లిస్తారు. అయినా పెద్దనామాత్యులంతటి వారే బంగారు తూగుటుయ్యాలలూపే జవరాలంకపురంపువిడెము లందించే పడుచులు వింజామరలు పట్టు పడతులు, పక్కన లేనిదే నవరసభరితమైన కవిత్వం రాయలేక పోయేరే. పాపం కవిగారికి ఇంత మాత్రపు ఉబలాటం సబబే గా. ఏమైనా ఆవకాయ జాడీ గురించి ఆలోచించే బాధ తప్పిందని సంతోషించేను.